NAAC: C (II Cycle)

**CHATRAPATHI SIVAJI TRI SATA JAYANTHI (CSTS) GOVT. KALASALA**

***Enter to Learn - Leave to Serve***

**Jangareddigudem, Eluru Dist**

Phone : 08821-225310, Visit us at :

www.cstsgk.ac.in

E-Mail :jangareddigudem.manatv@gmail.com

# DEPARTMENT OF TELUGU

| PROGRAMME INFORMATION | |
|---|---|
| **Programme Title** | BA/B.Com/B.Sc |
| **Awarding Institution** | Adikavi Nannayya University, Rajamahendravaram |
| **Teaching Institution** | CSTS Govt. Kalasala, Jangareddigudem |
| **Faculty** | **Dr. G. Venkata Lal** |
| **Department** | Department of Telugu |
| **Mode and Period of study** | Three academic Years Full Time |

- These are our core Telugu courses, which cover topics in General Telugu in only First, and Second year of Study and also Special Telugu in all years of study.

- From 1st to 5th Semesters both Programmes follow the same core course content in the 6th Semester students are having the Internship.

# Subject Curricular Frame Work

| Sam | Course No | Course | Course Type (T/P/L) | Hrs/ Week | Credits | Max. Marks | Max. Marks | Max. Marks |
|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | Count/Internal/ Mid Assessment | Sem-End Exam | Total |
| I | 1 | Sahiti Sourabham | T | 4 | 3 | 25 | 75 | 100 |
| I | 2 | Pracheena Kavithaa Parichayam | T | 5 | 5 | 25 | 75 | 100 |
| II | 3 | Srujanaatmaka Rachana | T | 4 | 3 | 25 | 75 | 100 |
| II | 4 | Adhunika Kavithaa Parichayam | T | 5 | 5 | 25 | 75 | 100 |
| III | 5 | Prachina Telugu Sahitya Charithra | T | 5 | 5 | 25 | 75 | 100 |
| IV | 6 | Adhunika Telugu Sahitya Charithra | T | 5 | 5 | 5 | 75 | 100 |
| IV | 7 | Telugu Sahitya Vimarsha | T | 5 | 5 | 25 | 75 | 100 |
| V | 8 | Lalitha Kalalu | T | 5 | 5 | 25 | 75 | 100 |
| V | 9 | Janapada Kalalu | T | 5 | 5 | 25 | 75 | 100 |
| VI | 10 | Internship | L | 4 | 4 | -- | 100 | 100 |

## Programme Outcomes of Telugu Language:

| | |
|---|---|
| **PO1** | తెలుగు సాహిత్యం యొక్క ప్రాచీనతను, విశిష్టతను తెలియజేయడం. ఆదికవి నన్నయ కాలం నాటి భాషా సంస్కృతులను, ఇతర ఇతిహాసాలు నాటి రాజనీతి విషయాల పట్ల పరిజ్ఞానాన్ని పెంచుకోవటం. ప్రాచీన కావ్యభాషలోని వ్యాకరణ అంశాలను అభ్యసనం చేయడం వల్ల భాషా సామర్ధ్యాన్ని, రచనల మెలకువలను గ్రహించగలరు. |
| **PO2** | తెలుగు సాహిత్యంలోని ప్రాచీన కవితా ఖండికలను వాటి రచన విధానాన్ని తెలియజేయడం. దాని ద్వారా కవితా ఖండికల యొక్క విశిష్టతను అందులో దాగి ఉన్న సాహిత్యం అంశాలను సమాజానికి ఎలా ఉపయోగకరమో తెలుసుకోగలరు. |
| **PO3** | తెలుగు సాహిత్య అభ్యసన నైపుణ్యాలను సృజనాత్మక నైపుణ్యాలుగా మార్చడం. విద్యార్థులు భాషా తత్వాన్ని, భాష యొక్క ఆవశ్యకతను, భాష యొక్క ప్రాధాన్యాన్ని గుర్తింపజేయడం. మనిషి వ్యక్తిగత జీవనానికి సామాజిక వ్యవస్థ పటిష్టతను భాషా ప్రధానమని తెలుసుకునేలా చేయటం. తెలుగు భాషలోని కీలకంశాలైన వర్ణం-పదం-వాక్యాల ప్రాధాన్యాన్ని అవగాహన చేసుకోగలరు. |
| **PO4** | తెలుగు సాహిత్యంలోని ఆధునిక కవిత్వాన్ని, వాటి రచన విధానాన్ని తెలియజేయడం. దాని ద్వారా ఆధునిక కవిత్వం యొక్క విశిష్టతను, అందులో దాగి ఉన్న సామాజిక సాహిత్య అంశాలను తెలుసుకోగలరు. |
| **PO5** | ప్రాచీన తెలుగు సాహిత్యం యొక్క గొప్పతనాన్ని ప్రాచీన సాహిత్యంలో దాగి ఉన్న సామాజిక అంశాలను తెలుగు సాహిత్యం వికాస దశలను తెలుగు సాహిత్యంలో ప్రాచీన ప్రక్రియలను గురించి తెలియజేయడం ప్రాచీన సాహిత్యం ద్వారా సమాజానికి మేలు ఏ విధంగా చేకూరుతుందో తెలుసుకొగలరు. |
| **PO6** | ఆధునిక తెలుగు సాహిత్యంలో విభిన్నమైనటువంటి ప్రక్రియల యొక్క ప్రాధాన్యతను, అవి సమాజ మార్పుకు ఏ రకంగా సహాయ పడ్డాయో తెలియజేయడం. ఆధునిక సాహిత్యంలోని అన్ని సాహిత్య ఉద్యమాలు, కొత్త కొత్త ప్రక్రియలు అన్ని సవివరంగా తెలిసుకొగలరు. |
| **PO7** | తెలుగు సాహిత్యంలో అనేక ప్రక్రియలు ఉద్భవించినప్పటికీ, అవి సమాజానికి ఎంత ఉపయోగకరమో, తెలుగు సాహిత్యం ఎంత గొప్పదో తెలుగు సాహిత్య విమర్శ ద్వారా తెలుసుకోగలరు. |
| **PO8** | తెలుగుదేశంలో నివసించేటటువంటి తెలుగువారమైన మనం, మన యొక్క సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టే లలిత కళలను మరిచిపోయే స్థితికి వచ్చింది. వాటిని తెలుగు సాహిత్య అభిమానులకు, తెలుగు విద్యార్థులకు తెలియజేసి వారి యొక్క జ్ఞానాన్ని పెంపొందించుకొగలరు. |
| **PO9** | తెలుగు సాహిత్యానికి మూలం జానపద సాహిత్యం. మౌఖిక జానపద సాహిత్యాన్ని గ్రంథస్తం చేయలేని స్థితి నుండి ప్రస్తుతం వాటిలో ఉన్నటువంటి కొన్ని ముఖ్యంశాలను కొంతవరకు గ్రంథస్తం చేశారు. జానపదులమైన మన యొక్క స్థితిగతులను, జీవన విధానాన్ని, సంస్కృతి సంప్రదాయాల్ని, ఆహారపు అలవాట్లను, సంగీత వాయిద్యాలను, జానపద కళారూపాలను తెలుసుకోగలరు. |

| | |
|---|---|
| **PO10** | తెలుగు సాహిత్యం ద్వారా సమాజంలో ఉన్నటువంటి విజ్ఞానాన్ని కాకుండా, సాహిత్యంలోని మెలకువలను నేర్చుకొని, వాటి ద్వారా జ్ఞానాన్ని సంపాదించుకొని, పోటీ పరీక్షల్లో ప్రధమమైనటువంటి గ్రూప్ వన్ నుంచి గ్రూప్ ఫోర్ వరకు, అలాగే ఉద్యోగాలకు సంబంధించిన పోటీ పరీక్షలకు తెలుగు సాహిత్యం చక్కగా దోహదం పడుతుంది. అదే విధంగా ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే వారికి ఎంఏ తెలుగులో చక్కని అవకాశం ఉన్నది. వాటితో పాటు బిఈడి లో తెలుగు సాహిత్యాన్ని ఒక ప్రత్యేకంగా ఎంచుకోవచ్చు. ఇవే కాకుండా సామాజిక మాధ్యమాల ద్వారా కంప్యూటరీకరణ పెరగడం వల్ల సాంకేతికత ద్వారా తెలుగు సాహిత్యంలో చక్కని ఉద్యోగ అవకాశాలు పొందే విధంగా తెలుగు సాహిత్యం ఉపయోగపడుతుంది. |

## Course Outcomes of General Telugu – Semester - I
## Title of the Paper: Sahithi Sowrabham (సాహితి సౌరభం)

| | |
|---|---|
| **CO1** | తెలుగు సాహిత్యం యొక్క ప్రాచీనతను, విశిష్టతను గుర్తించటం. ఆదికవి నన్నయ కాలం నాటి భాషా సంస్కృతులను పరిచయం చేయటం. |
| **CO2** | జాషువా కాలం నాటి మత పరిస్థితులు గబ్బిలం కావ్య విశేషాలు తెలియజేయడం ద్వారా సమాజం పట్ల అవగాహన పెంపొందింప చేయడం. |
| **CO3** | సంపన్న కుటుంబంలోని పరిస్థితులు, ప్రేమ, పరువు వంటివి మనిషిని ఎలా నడిపిస్తాయో అవగాహన కల్పించడం. |
| **CO4** | జమీందారీ వ్యవస్థ ఎలా బీటలు వాడుతుందో, మన సమాజంలో పెట్టుబడిదారీ బీజాలు ఎలా నాటుకున్నాయో అర్థం చేసుకోవడంతో పాటూ, మన పల్లెటూళ్లో మానవ సంబంధాలు, ఆస్తి అంతస్తులు వికృత రూపంలో ఎలా సాక్షాత్కరిస్తున్నాయో తెలియజేయడం. |
| **CO5** | చరిత్ర ప్రక్రియను దాని విశిష్టతను పరిచయం చేయడం |
| **CO6** | ప్రాచీన కావ్య భాషలోని వ్యాకరణ అంశాలను అధ్యయనం చేయడం. వ్యాకరణ అంశాల ద్వారా భాషా సామర్థ్యాన్ని పెంపొందింప చేయడం. |

## Course Outcomes of Special Telugu – Semester - I
## Title of the Paper: Introduction of Classical Poetry (ప్రాచీన కవిత్వ పరిచయం)

| | |
|---|---|
| **CO1** | ప్రాచీన తెలుగు కవితా సౌందర్యాన్ని విశిష్టతను గుర్తిస్తారు. తెలుగు జాతి సంప్రదాయాలను గ్రహిస్తూ, తెలుగువారి సంస్కృతిలో ఒక భాగమైన తెలుగు పద్య కవిత్వం వికాసం చెందిన విధానాన్ని విశ్లేషణాత్మకంగా అవగాహన చేసుకోగలరు |

| | |
|---|---|
| **CO2** | మార్గ కవితకు వ్యతిరేకంగా తలెత్తిన దేశి కవిత ఉద్యమాన్ని అవగాహన చేసుకుంటారు. శివ కవుల కాలం నాటి మత, ధార్మిక పరిస్థితులను భాషా విశేషాలను గ్రహించగలరు. |
| **CO3** | తిక్కన మహాభారత రచనా విశిష్టతను గ్రహిస్తూ, అందులోని కావ్య శిల్పం ద్వారా రసానుభూతిని పొందగలరు. ఉపాఖ్యానాలలోని సందేశాన్ని గ్రహిస్తూ, గ్రాంధికభాష రూపుదిద్దుకున్న క్రమాన్ని గుర్తించగలరు. |
| **CO 4** | పోతన భాగవత విశిష్టతను పత్తి తత్వాన్ని అర్థం చేసుకోగలరు మొల్ల రామాయణం లోని కవితా రసతత్వాన్ని కావ్యేతిహాస ప్రక్రియ విశిష్టతను, శబ్దసౌందర్యాన్ని గ్రహించగలరు. |
| **CO 5** | మార్గ కవిత ప్రబంధ ప్రక్రియలోకి పరిణమించిన వైనాన్ని తెలుసుకుంటారు. ప్రబంధ యుగ విశిష్టతను అల్లసాని కవితలోని జగిబిగిని దించగలరు కావ్య వస్తువులు కాలానుగుణంగా వచ్చిన మార్పులు గ్రహించగలరు. |

## Course Outcomes of General Telugu – Semester - II

## Title of the Paper: Creative Writing (సృజనాత్మక రచన)

| | |
|---|---|
| **CO1** | తెలుగు సాహిత్య అభ్యసన నైపుణ్యాలను సృజనాత్మక నైపుణ్యాలుగా మార్చడం. విద్యార్థులు భాషా తత్వాన్ని భాష యొక్క ఆవశ్యకతను భాష యొక్క ప్రాధాన్యాన్ని గుర్తింపజేయడం. మనిషి వ్యక్తిగత జీవనానికి సామాజిక వ్యవస్థ పటిష్టతను భాషా ప్రధానమని తెలుసుకునేలా చేయటం తెలుగు భాషలోని కీలకంశాలైన వర్ణం పదం వాక్యాల ప్రాధాన్యాన్ని అవగాహన చేసుకోవడం. |
| **CO2** | అనువాద రంగంలో నైపుణ్య సంపాదనను కలుగజేయడం |
| **CO3** | సృజనాత్మక రంగం, ప్రసార మాధ్యమ రంగాల్లో ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేలా చేయడం. |
| **CO4** | వ్యాసరచన ఎలా చేయాలో నేర్పించడం. |
| **CO5** | ఇంకేతిక రంగంలో తెలుగు ప్రాధాన్యతను గుర్తించేలా చేయడం. |

## Course Outcomes of Special Telugu– Semester - II

## Title of the Paper: introduction of modern poetry (ఆధునిక కవితా పరిచయం)

| | |
|---|---|
| **CO1** | వర్తమాన తెలుగు జీవనంలో ఒక భాగమైన ఆధునిక తెలుగు కవిత్వం తీరుతన్నులను సౌందర్యాన్ని విశ్లేషణాత్మకంగా అవగాహన చేసుకోగలరు. |
| **CO2** | దేశభక్తి సామాజిక అసమాన తల నివారణ మానవతావాదం మొదలైన బావాలను |

| | |
|---|---|
| | పెంపొందించుకోగలరు. |
| **CO3** | సున్నితమైన భాషను ఉపయోగిస్తూ ఉత్తమ భావాలను ప్రకటించే సామర్థ్యాన్ని అందుకోగలరు. |
| **CO4** | వ్యవహారిక భాషలో సామాజిక చైతన్యాన్ని ప్రోత్సహించే కవిత్వం రాయడానికి ప్రేరణ పొందగలరు. |
| **CO5** | ఆధునిక కాలంలో కవితల్లోనూ వస్తువులోనూ భావం లోను వచ్చిన మార్పులను గ్రహించగలరు శిల్పం లో స్వేచ్ఛను భావ ప్రకటనలో వచ్చిన మార్పులను సామాజిక భాష దగ్గర కావటాన్ని అవగాహన చేసుకోగలరు. |

## Course Outcomes of Special Telugu– Semester - III

### Title of the Paper: History of Classical Telugu Literature (ప్రాచీన తెలుగు సాహిత్య చరిత్ర)

| | |
|---|---|
| **CO1** | తెలుగువారి చరిత్రలో భాగమైన తెలుగు సాహిత్య చరిత్ర చిరకాలంగా తెలుగువారు ఆచరిస్తున్న సంస్కృతిలో ఎలా అంతర్భాగమైందో తెలుసుకోగలరు. |
| **CO2** | తెలుగు సాహిత్య క్రమ పరిణామాన్ని గురించిన స్థూలమైన అవగాహనను పొందుతారు. |
| **CO3** | తెలుగులో ఉన్న రెండు సాహిత్య సంప్రదాయాలైన మౌఖిక, లిఖిత రూపాలను గుర్తిస్తారు. వివిధ సాహిత్య ప్రక్రియల వికాసాన్ని అవగాహన చేసుకుంటారు. |
| **CO4** | కవులు తమ సృజనాత్మకత ద్వారా సృష్టించిన సాహిత్యాన్ని బోధించడం ద్వారా విద్యార్థులు సాహిత్యం పట్ల సంవేదనను, అభిరుచిని, విమర్శనాత్మక విశ్లేషణ శక్తిని పొందగలరు. |
| **CO5** | ఆయా శాస్త్రాల్లో కృషి చేసే వారికి ఆ రంగంలో విషయ జ్ఞానం ఎలా అవసరమో తెలుసుకోగలరు తెలుగు సాహిత్యంలో కృషి చేసే వారికి తెలుగులో పాండిత్యం అవసరమని గుర్తిస్తారు. |
| **CO6** | కవులు, రచయితలు వాడిన సృజనాత్మక భాషను పరిచయం చేయడం ద్వారా విద్యార్థులు తమ కళావసరాలను తీర్చుకోగలరు. |

## Course Outcomes of Special Telugu– Semester – IV A

### Title of the Paper: History of Modern Telugu Literature (ఆధునిక తెలుగు సాహిత్య చరిత్ర)

| | |
|---|---|
| **CO1** | ఆంగ్లభాష ప్రభావం వల్ల వచ్చిన పరిణామాల ఫలితంగా ఏర్పడిన ఆధునిక తెలుగు సాహిత్య స్వరూప స్వభావాలను తెలుసుకోగలరు. |
| **CO2** | సామాజిక మార్పులు సాహిత్యంలో ఎలా ప్రతిబింబించింది గ్రహిస్తారు. |
| **CO3** | ఆధునిక సాహితీ ప్రక్రియలను అవగాహన చేసుకోవడం ద్వారా సమాజంపై సాహిత్య ప్రభావాన్ని తెలుసుకోగలరు. |
| **CO4** | మార్క్సిజం కారణంగా ప్రపంచవ్యాప్తంగా వచ్చిన భావ విప్లవాన్ని అవగాహన చేసుకోగలరు. |
| **CO5** | సమకాలీన ఆధునిక కవితా ధోరణులను అవగాహన చేసుకోవడం ద్వారా అస్తిత్వ వాదాల పట్ల తమదైన వైఖరిని ఏర్పరచుకోగలరు. |

## Course Outcomes of Special Telugu – Semester – IV B

### Title of the Paper: Telugu literary criticism (తెలుగు సాహిత్య విమర్శ)

| | |
|---|---|
| **CO1** | కలలు సాహిత్యం ఎలా పడుతున్నాయో గుర్తిస్తూ కలలోని రకాలను కవిత్వం యొక్క ప్రత్యేకతను గ్రహిస్తారు. |
| **CO2** | కావ్య స్వరూపాన్ని ప్రాచీన ఆధునిక కవుల అభిప్రాయాలను అవగాహన చేసుకుంటారు. |
| **CO3** | కావ్యహేతువులను కావ్య ప్రయోజనాలను కావ్య భేదాలను గుర్తించడం ద్వారా సాహిత్యం ఎందుకోసమో విశ్లేషించగలుగుతారు. |
| **CO4** | రస సూత్రాన్ని అవగాహన చేసుకోవడం ద్వారా కళాభిరుషిని పొందుతారు. |
| **CO5** | ధ్వని స్వరూపాన్ని గ్రహించడం ద్వారా కావ్యానందాన్ని ఆస్వాదిస్తారు. |
| **CO6** | కావ్య లక్షణాలను సంప్రదాయ పద్ధతిలో విమర్శనాత్మకంగా అధ్యయనం చేయడం ద్వారా సంప్రదాయ సాహిత్యంలోని విశిష్టతను గ్రహిస్తారు. |

## Course Outcomes of Special Telugu – Semester – V A
## Title of the Paper: Fine Arts (లలిత కళలు)

| | |
|---|---|
| **CO1** | కలల ప్రాధాన్యాన్ని లలిత కళల్లోని సౌందర్యాన్ని గ్రహించగలరు. |
| **CO2** | తెలుగు పాలకుల కళాభిరుచిని తెలుసుకోగలరు. భారతీయ శిల్పకళల పట్ల చిత్రకళల పట్ల అవగాహన చేసుకోగలరు. |
| **CO3** | భారతీయ సంగీత రీతుల విశిష్టతను తెలుసుకోగలరు. నాట్య – నృతాంశాలపై అభిరుచిని వృద్ధి చేసుకోగలరు. |
| **CO4** | లలితకళ్ళల్లో కవిత్వ ప్రాధాన్యాన్ని గుర్తించి సృజన రైతుల పట్ల అభివృద్ధి పెంచుకోగలరు. |
| **CO5** | తెలుగు వాగ్గేయకారుల గేయాల ప్రాధాన్యాల గుర్తించి, సంకీర్తన-పద-కృతులపై అవగాహన చేసుకోగలరు. |

## Course Outcomes of Special Telugu – Semester – V B
## Title of the Paper: Folk Arts (జానపద కళలు)

| | |
|---|---|
| **CO1** | విద్యార్థులు జానపద విజ్ఞానం పట్ల ప్రాథమిక అవగాహన చేసుకుంటారు. |
| **CO2** | జానపద సాహిత్యాన్ని దాని ప్రాధాన్యాన్ని విశిష్టతను తెలుసుకోగలుగుతారు. |
| **CO3** | జానపద భాషా సంస్కృతుల వైవిధ్యాన్ని గూర్చి అవగాహన చేసుకోగలరు. |
| **CO5** | జానపద ప్రదర్శన కళలైన యక్షగానం, బుర్రకథ మొదలైన ప్రక్రియలను గూర్చి అవగాహన చేసుకోగలరు. |
| **CO5** | మన గ్రామాల జాతీయ సంపదగా జానపద గేయాలను గుర్తిస్తూ, వాటిని పాడే విధానాన్ని గమనించగలరు. |